విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 21 జూన్ 2024 — 8 పేజీలు

సమష్టి కృషితో విజయం సాధించాం

టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : సమిష్టి కృషితో కనిగిరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించు కున్నామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల టిడిపి కార్యాలయంలో 270 బూత్ సబ్ ఇంచార్జి కోన చెన్నయ్య ఆధ్వర్యంలో పువ్వాడి వెంకటేశ్వర్లను శాలువతో సన్మానించి అభినందించారు. పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన బాధ్యతలు కూడా మనపై ఉన్నాయన్నారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి, తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధముగా ప్రజలకు సేవలు అందిం చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఇరి కోటిరెడ్డి, షేక్ నాయబ్ రసూల్,షేక్ కాజా రహమతుల్లా, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా'

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వం జూన్13వ తారీకు నుండి జూలై 12వ తేదీ వరకు జరుపుచున్న నేను బడికి పోతా కార్యక్రమానికి సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కల్పనా మండల స్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. భాగంగా పైన తెలిపిన తేదీల్లో సర్వే నిర్వహించి ఆరు నుండి 18 సంవత్సరాల లోపల ఉన్నటువంటి బాల బాలికలను పాఠశాల యందు చేర్పించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు మండల తహసీల్దార్ సుధాకర్ రావు మండల విద్యాధికారులు ఈ రవిచంద్రబాబు టి.హరిబాబు వెలుగు ఏపీఎం సురేష్ మండల పరిధిలోని అన్ని సచివాలయాలు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

యుటీఎఫ్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, 117 జీవోను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని కనిగిరి మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం అన్నారు. కనిగిరి మండలంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా నిన్న, ఈరోజు మండలంలోని పాఠశాలను సందర్శించడం జరి గింది. ఈరోజు గొల్లపల్లి, తుమ్మగుంట, పోలవరం, దిరిచవంచ, బడుగులేరు, చల్లగిరిగల, ఎడవల్లి పాఠశాలలో ఉన్న ఉపాధ్యా యుల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.కె కాజా రహమతుల్లా, కనిగిరి మండల అధ్యక్షులు బి మల్లికార్జున, కృష్ణమూర్తి ,మాల కొండారెడ్డి ,కొండారెడ్డి, టి.రమణారెడ్డి, ఎం రాము, కాశయ్య, వెంకట్ రెడ్డి, ఓంకారం రామారావు, జీవి నారాయణ, శ్రీను, ఏడుకొండలు, పి రమేష్ పాల్గొనడం జరిగింది.

వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు సమతా నగర్లో గల శ్రీవెంకటేశ్వర్లు స్వామి దేవస్థానం నందు గురువారం వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేశారు. 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ రాయిని సుధాకర్ మలగా వెంకట్రావు కల్లూరి వెంకటే శ్వర్లు కరిచేటి శ్రీనివాసరావు కొట్టె వెంకటేశ్వర్లు నటకం శంకర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మార్పులను విద్యార్థులు గమనించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ సమాజంలో వస్తున్న మార్పులు, ఉద్యోగ అవ కాశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆయా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని ఎంపిక చేసిన 20 పాఠశాలలు, కె.జి.బి.వి.లు, ఏ.పి. మోడల్ స్కూల్స్, ఒకేషనల్ కోర్సులు కలిగిన జూనియర్ లెక్చరర్లకు గురువారం కొప్పోలులోని నెక్స్టెన్ స్కూల్లో మూడు రోజులపాటు జరిగే కెరీర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాముపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశను పూర్తి చేసుకుని ఉత్తమ పౌరులుగా పిల్లలు ఎదగడానికి టీచర్ల మార్గదర్శకత్వం ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల ప్రతిభ, వారి ఆసక్తిని గమనించి వారికి ఉద్యోగ అవకాశాలు లభించే కోర్సుల గురించి కూడా తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత అధికంగా ఉంటుందని, కావున విద్యా వ్యవస్థను కూడా ఆ స్థాయికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్ సంస్థ సి.ఈ.ఓ. రాక్వెల్ షరాఫ్, ఆస్ట్రేలియాకు చెందిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ శారా ఆండర్సన్ల సహకారంతో జిల్లాలోని విద్యార్థులకు ఉపయోగపడేలా టీచర్లకు అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు జిల్లాలోని ఇతర ఉపాధ్యాయులకు, పాఠశాలలకు స్ఫూర్తిగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రొఫెసర్ మంజునాథ్, ప్రాజెక్ట్ హెడ్ యశస్విని, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనూష, ఎస్.సి.ఈ.ఆర్.టి. నుంచి సుధా లక్ష్మి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు నుంచి ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎస్.ఆర్.కృష్ణారావు, అకడమిక్ కౌన్సిలర్ పింకీమిశ్రా మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.సుభద్ర, డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, ఏ.ఎం.ఓ. రమేష్, డైట్ లెక్చరర్ రవీంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగానికి పదవి విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర-దర్శి : ప్రతి ఉద్యోగి ఎప్పుడో ఒకప్పుడు పదవీ విరమణ చేయక తప్పదని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ పి సంధ్యారాణి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏఈఓ గువ్వల రాజేశ్వరి పదవి విరమణ చేసిన సందర్భంగా జరిగిన ఉద్యోగ పదవీ విరమణ సన్మానోత్సవ సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజేశ్వరి కార్మికుల చేత పని చేపించడంలో క్రమశిక్షణ పట్టుదల గల వ్యక్తని కొనియాడారు. చెప్పిన కార్యక్రమాలు తూచా తప్పకుండా నిర్వహించేదని వారు పేర్కొన్నారు. వర్షం వచ్చినా, ఎండ వచ్చిన పక్కకు పోకుండా పట్టుదలతో పని చేపించేదని వారు తెలిపారు. మరొక శాస్త్రవేత్త సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ రాజేశ్వరి ఎప్పుడు కార్మికుల మధ్యలోనే ఉండేదని, కార్మికులతోనే కలిసి మెలిసి ఉండేదని, ఉద్యోగ కార్మికులతో కలిసిమెలిసి ఉండేదని, ఆయన తెలిపారు. కీటక శాస్త్రవేత్త ఎల్ రాజేష్ చౌదరి మాట్లాడుతూ క్రమశిక్షణ కృషి పట్టుదల గలవ్యక్తి రాజేశ్వరియని, మగవాళ్లతో కూడా పని చేపించేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టైం స్కేల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఇంకా కార్యక్రమంలో ఈ వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది. టైం స్కేల్ ఎంప్లాయిస్ ఉద్యోగులు. పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు. రాజేశ్వరి బంధువులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి సంధ్యారాణి, డాక్టర్ సిహెచ్ వరప్రసాద్, డాక్టర్ ఎల్ రాజేష్ చౌదరి మరియు సిబ్బంది, టైం స్కేల్ ఉద్యోగ కార్మికులు, కెవికె ఉద్యోగ కార్మికులు, బంధువులు కలిసి పదవీ విరమణ పొందిన జి, రాజేశ్వరికు శాలువాలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు.

ఏఎంసీ రేసులో కత్తి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-దర్శి : బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన కత్తి నాగేశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు పార్టీ ఆవిర్భావం నుంచి కుటుంబంతో సహా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2013లో ఆయన భార్య కత్తి వెంకటరత్నం తూర్పు వీరాయపాలెం సర్పంచ్గా పోటీ చేసి ఆరోజు జరిగిన పరిణామాలతో ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలన వార్తగా నిలిచింది. ఈ క్రమంలో అప్పటి అధికార పార్టీ కత్తి నాగేశ్వరరావు పై అక్రమ కేసులు బనాయించి నానా ఇబ్బందులు పెట్టిన ఏమాత్రం భయపడకుండా నేటికీ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఈ క్రమంలో అటు కుటుంబాన్ని కోల్పోయిన అధికార పార్టీ కేసులను ఎదుర్కొని పార్టీలోనే కొనసాగుతున్నారు. ఇటువంటి బిసి వర్గానికి చెందిన నాయకునికి దర్శి ఏఎంసి చైర్మన్ పదవి ఇచ్చి బీసీలకు న్యాయం చేయాలని బీసీ వర్గ ప్రజలుకోరుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ అంటే తెలుగుదేశం,తెలుగుదేశం అంటే బీసీ అనే విధంగా ఉందని ఆమాదిరిగానే దర్శిలో కూడా దర్శి ఏఎంసి చైర్మన్ కత్తి నాగేశ్వరావుకిచ్చి బీసీలకు న్యాయం చేయాలని బీసీ వర్గ నేతలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల ఉన్నత విద్యాధికారులు ఏర్పాటు చేసిన స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి గురువారం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కు విద్యార్థులు,ఉపాధ్యాయ సిబ్బంది మేళాతాలాలతో సాదర స్వాగతం పలికారు.మొదటగా పాఠశాల ప్రాంగణంలోని శ్రీ సరస్వతీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం విద్యార్థులకు బ్యాగ్,పాఠ్యపుస్తకముల కిట్ లను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన విద్య,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,మౌలిక సదుపాయాల కల్పన దిశగా తెలుగుదేశం ప్రభుత్వం ముందడుగు వేస్తుందని,ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఈ సందర్భంగా విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, ఎంపీపీ కడప లక్ష్మి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ, కౌన్సిలర్లు గద్దం భాస్కర్ రెడ్డి,ఎంఈఓలు జింకా వెంకటేశ్వర్లు, కావడి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు పోల నాగభూషణ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవం సందర్భముగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన గిద్దలూరు తహశీల్దారు జి.సిద్దార్థకి అదేవిధంగా సుబ్బారావు డిప్యూటీ తహశీల్దార్, షేక్ ముస్తక్ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్, భాస్కరరావు ఎలక్షన్ సీనియర్ సహాయకులు, వైపి రంగయ్య గ్రామ రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులను రెవెన్యూ సిబ్బంది శాలువ కప్పి పూలమాలలతో సన్మానించడం జరిగినది.

ఘనంగా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనమ్మకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. లలిత్ సాగర్ మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వహించడం లో పట్టుదల ఉందని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం పర్యటన చేసారని అన్నారు మరెన్నో జన్మదిన లు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి. ఓబుల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దారం నాగవేణి - సుబ్బారావు, నియోజకవర్గ ఐ.టిడిపి కౌన్వీనర్ యస్.వి.రామయ్య, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, కొండారెడ్డి, రమేష్, బడే, గుర్రం బాలకృష్ణ, కల్లూరి సుబ్బు, తానం చింతల మల్లి పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఇంటి ఆవరణలో విత్తనాలు వేసుకొని పెరటి తోటల కూరగాయలు పెంచుకోవాలని డిబిఆర్సి కోఆర్డినేటర్ డి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని భీమవరం ఎస్సీ కాలనీలో గురువారం పెరటి తోటల పెంపకం పై ఎస్సీ కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణలో విత్తనాలు వేసుకొని గ్రామాల్లో దొరికే ఆకులు, పేడ ఎరువులు, సారవంతమైన మట్టిని సేకరించి మొక్కలలో వేస్తే విషతుల్యంలేని ఆహార పంటలుగా వస్తాయన్నారు. ఇలాంటి కూరగాయల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపన బోయిన వెంకట్రావు, సువర్ణ రాజు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ మాధవి లత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని పద్మజ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో గురువారం ఆరోగ్య శాఖ మండల అధికారులు, సిబ్బంది పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి వారి వారి ఇంటి వద్ద సీజనల్ వ్యాధుల పట్ల ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, సికిల్ సెల్ఎనీమియా, వ్యాపించకుండా ఆరోగ్య విద్య గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. దోమలు, లార్వ పెరగకుండా నీటి తొట్టెలు,పీపాలపై దుస్తులు బిగుతుగా కడితే వ్యాధులు వ్యాపించకుండా, దోమల ఉత్పత్తి పెరగకుండా ఆపవచ్చని సూచించారు. టీకాల కార్యక్రమం నిర్లక్ష్యం చేయకుండా తల్లి బిడ్డలు ఏదైనా రిమార్క్స్ లేకుండా తగు మందులు టీకాల కార్యక్రమం వద్ద ఏఎన్ఎం లను ఉంచాలని సూచించారు. ఏఎన్ఎం లు బాధ్యతగా సర్వేలు నిర్వహిస్తూ పర్ఫామెన్స్ ఉన్న ఏఎన్ఎం లను బాధ్యతగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి మధు శంకర్, వైద్యాధికారిని ఎం జాస్మిన్, సి హెచ్ ఓ నారాయణరావు, వెంకటరావు, సూపర్వైజర్ నాగేశ్వరరావు, సుబ్బారావు, హెల్త్ ఎడ్యుకేటర్ కే ఏ రాజు, ఏ అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీలో యశ్వంత్‌కి 203వ ర్యాంక్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని సుధనగుంట్ల గ్రామానికి చెందిన కొటికల కొండయ్య వెంకట రమణమ్మల కుమారుడు కోటికల యశ్వంత్ ఆల్ ఇండియా నిర్వహించిన ఐఐటీ ఫలితాలలో 203వ ర్యాంకును కైవసం చేసుకుని సత్తా చాటారు. ఆయన విజయవాడ కేకేఆర్ గౌతమ్ నందు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని హ్యాపీ వ్యాలీ కోచింగ్ సెంటర్ నందు ఐఐటి కోచింగ్ తీసుకొని ఈ ర్యాంకు సాధించారు. గతంలో వీరి అన్న కోటికల రాఘవ్ అదే కాలేజీలో చదివి ఐఐటి ఢిల్లీలో క్యాపిటర్ సైన్స్ నందు 66వ ర్యాంకు సాధించారు. వీరి తాతగారు కీర్తిశేషులు కొటికల అంకయ్య, అంకమ్మ ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్నారని వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

23న దోర్నాల మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : 23న దోర్నాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాసర్ రెడ్డి గురువారం తెలిపారు. ఎంపీపీ గుమ్మా పద్మజ అధ్యక్షతన స్థానిక ఎంఆర్సి భవనంలో జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

'ఉగ్ర' గెలుపులో ప్రధాన భూమిక పోషించిన ఆర్యవైశ్యులు

విశాలాంధ్ర-కనిగిరి : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్నారు. అయితే ఉగ్ర గెలుపులో కనిగిరి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్యులు ప్రధాన భూమిక పోషించారని అనటంలో అతిశయోక్తి లేదని కనిగిరిలో చర్చ సాగుతుంది. రాజకీయాల్లో ఎన్నడు లేని విధంగా ఆర్య వైశ్యులు ధైర్యంగా ముందుకు వచ్చి ఉగ్ర మద్దతుగా నిలిచి ఉగ్రసేనగా అనేక సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో పలుచోట్ల ఆర్యవైశ్యులపై పాలకుల దాడులకు పాల్పడటంతో పాటు వారి అడ్డదిడ్డమైన జీవోలతో వ్యాపారాలను దెబ్బ కొట్టడం జరిగింది. దీంతో ఆర్థికంగా , మానసికంగా చితికిపోయిన ఆర్యవైశ్యులు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చి ధైర్యంగా ఎన్నికల ఘట్టం ముగిసే వరకు నిలబడటం హర్షించే విషయం. ప్రధానంగా కనిగిరిలో ఆర్యవైశ్యులు ఎక్కువ భాగం ఉగ్ర నరసింహారెడ్డికి మద్దతు ఇచ్చి అసాధారణమైన విజయం అందించారు.కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి మున్సిపాలిటీ, పామూరు, వెలిగండ్ల, సిఎస్పురం, పీసీ పల్లి, కనిగిరి రూరల్, హనుమంతునిపాడు మండలంలో మొత్తం ఎనిమిది వేలకు పైగా ఆర్యవైశ్యుల ఓట్లు ఉన్నాయి. ఈ ఓట్లలో నూటికి 90 శాతం కూటమి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డికే ఓటు వేసి ఆర్యవైశ్యులు ఆశీర్వదించారని ఎన్నికల లెక్కింపులో తెలిసిన విషయం.

వైసిపి ప్రభుత్వం పేదలకు పట్టెడన్నం పెట్టేఅన్న క్యాంటీన్లను కూల్చివేయడంతో పేదలు ఆక్రోశించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుతో ముక్కుగ్రహసింహారెడ్డి పేదల కోసం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్న క్యాంటీన్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లటంలో ఆర్య వైశ్యులు సఫలీకృతమైనారు. ఈరోజు పేదలు అన్న క్యాంటీన్ వల్ల ఆకలి తీర్చుకుంటున్నారంటే ఉగ్ర నరసింహారెడ్డి పుణ్యమే.అలాగే మహాశక్తి తెలుగు మహిళలో ఆర్యవైశ్య మహిళలు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళటానికి ప్రధాన భూమిక పోషించారు.

తెర ముందు హీరోలు కొందరే.. తెర వెనుక చాలామంది

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి గెలుపులో ఆర్య వైశ్యులు ప్రధాన భూమిక పోషించారు. ఎన్నికల్లో తెర ముందు ఉన్న హీరోలు కొందరే ఉన్న .. తెర వెనుక వందల మంది సైనికుల్లాగా పనిచేసి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది నాయకులు కార్యకర్తలు తెర ముందు హీరోలుగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ తెర వెనుక వందల మంది ఆర్యవైశ్యులను ఒక తాటిపై తెచ్చి ఉగ్ర గెలుపుకు బాటలు వేశారు. ఏ ఎన్నికల్లో ఇంత బహిరంగంగా వచ్చి నాయకులను, కార్యకర్తలను ప్రేరణ కలిగించిన దాఖలాలు ఆర్యవైశ్యుల్లో లేరని చెప్పవచ్చు. కానీ ఈసారి ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేసిన ఆర్యవైశ్యుల కృషి అభినందనీయమని కనిగిరి ప్రజలు ప్రశంసిస్తున్నారు.

నేను 'బడికిపోతా'

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నేను బడికి పోతా కార్యక్రమంను విజయవంతం చేయాలని యర్రగొండపాలెం ఎంపీడీవో నాగేశ్వర ప్రసాదు అన్నారు. గురువారం యర్రగొండపాలెం లోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన "నేను బడికి పోతా" కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల వయసు 6-14 సం. వయస్సు గల విద్యార్థులందర్నీ తిరిగి పాఠశాలలో చేర్పించాలనీ, ఎచ్ఎమ్ఎస్, సీఆర్పీలు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు డోర్ టు డోర్ సర్వే చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఎంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలు ఎవరూ బాల కార్మికులుగా మారకుండా చూడాలని, బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలనీ, తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని, ర్యాలీలు, సెమినార్లు జరుపాలనీ, డ్రాపవుట్ రహిత మండలంగా చూడాలనీ, వెల్ఫేర్ వారు, ఎచ్ఎమ్ఎస్, స్కూల్ కమిటీ, సీఆర్ఎమ్టీ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎంఇఓ 2 మల్లానాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చేకూరుస్తున్న సదుపాయాలు, విద్య ఆవశ్యకత తెలుపాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే విద్యార్థులు అందరూ మానుకోకుండా బడికి రావాల్సి ఉంటుందని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు ఇష్టమైన విషయాలు తెలుసుకునీ, వాటి పై ఆసక్తి పెంపొందించాల్సి వుంటుందనీ, పాఠశాలకు రప్పించటానికి వినూత్న మార్గాలు ఎంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎం, ఎడ్వర్డ్, సీడీపీఓ పద్మావతి పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

ఏఐఎస్ఎఫ్ నాయకుల బైఠాయింపు

విశాలాంధ్ర-కనిగిరి :

కనిగిరి శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నారని, విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని గురువారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైఠాయించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని తుంగలో దక్కి విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులతో పాటు విద్యాసంస్థల వద్దనే బుక్స్, యూనిఫామ్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులనకు విద్యార్థులకు అధిక మొత్తాలకు విక్రయిస్తున్నారు. కొన్ని కొన్ని విద్యాసంస్థలకు కనీసం తరగతి గదులు కనీస సౌకర్యాలు లేకుండా ప్లే గ్రౌండ్ లేకుండా ఎటువంటి శిక్షణ లేని ఉపాధ్యాయులతో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తరపున డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25% సీట్లను ఏ యొక్క విద్యా సంస్థలు అమలు చేయడం లేదు తరగతి గదులు ముందు ఫీజుల డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులని ప్రశ్నిస్తామన్నారు. అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్, తాహిద్, వంశీ నారాయణ,నిథిన్ పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా మట్టి నమూనా పరీక్షలు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు ప్రభుత్వం ఉచితంగా చేస్తుందని మండల వ్యవసాయ అధికారి జి.వెంకటస్వామి అన్నారు. గురువారం పీసి పల్లి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రైతులు అధిక పంట దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు చేసుకొని విత్తనాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి ఏడాది రైతులు తమకున్న భూమిలో మట్టి పరీక్షలు చేసుకొని పంటలు వేసుకోవాలని, ఏపంట సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందో రైతులకు వివరించారు. మండల పరిధిలో 539 మట్టి నమూనాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపాలని కౌలు రైతులను గుర్తించి గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా కౌలు కార్డులు మంజూరు చేయించాలని సిబ్బందికి తెలియజేశారు. పంటలకు సరైన మోతాదులో ఎరువులు వేసేందుకు భూసార ఫలితాలు మేలుచేస్తాయని పంటలు సాగు చేసేందుకు రైతులు సేంద్రీయ ఎరువులు వేయాలని అవగాహన కల్పించారు. పొలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపితే మంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ-2 జరిగే నరసింహారావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎస్సీ కాలనీలలో నేను బడికి పోతా కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్ల లను బడి బయట పిల్లలను పాఠ శాలలో చేర్పించాలని కోరారు. నేను బడికి పోత కార్యక్రమం జూన్ నెల 13 నుంచి జూలై నెల 12వ తేదీ వరకు జరుగుతుందని 10 గ్రామంలో ఉపాధ్యాయులు ఇం టింటా తిరిగి పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు.

26న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పామూరు : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీన ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో పి పుట్టారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య కార్మికులు సక్రమంగా పనిచేయాలి

- మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

విశాలాంధ్ర - చీరాల : చీరాల పట్టణం పరిశుభ్రంగా ఉండేలా విధులలో ఉన్న పారిశుధ్య కార్మికులు చిత్తశుద్ధితో పని చెయ్యాలని చీరాల మునిసిపల్ కమీషనర్ చక్రవర్తి అన్నారు. చీరాల పట్టణంలోపారిశుధ్య కార్మికుల హాజరు వివరాలు, మునిసిపల్ పార్కులను కమీషనర్ చక్రవర్తి గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ చీరాల పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, స్వర్ణ గేటు వద్ద డ్రైనేజీ సమస్య ఉందని తెలుసుకొని డ్రెయినేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సహా అక్కడకు వెల్లి పరిశీలించి కార్మికులకు తగు సూచనలు అందించారు.అనంతరం మునిసిపల్ పార్కు పరిశీలించి డిప్యూటీ ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్ తో కలిసి పార్కుల్లో నూతనంగా అమర్చిన సామగ్రిని పరిశీలించి పార్కులోని ఆట వస్తువులను తనిఖీ నిర్వహించారు. మునిసిపల్ సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించండి

- జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ

విశాలాంధ్ర - చీరాల : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని,గర్భిణీ స్త్రీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి వారిలో మనోధైర్యం నింపాలని జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ అన్నారు. గురువారం చీరాల ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ లతో మాతృమరణాలపై జిల్లా వైద్య అధికారిణి ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో మనోధైర్యం లేకపోవడంతోనే మరణాలు సంభవిస్తాయని వైద్యులు వైద్యం అందించడంతో పాటు వారిలో ధైర్యం నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వెంకటేశ్వర్లు,ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్,ఈపూరుపాలెం పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ



విశాలాంధ్ర - యద్దనపూడి : స్వర్గీయ మద్ది నేని బ్రహ్మానందం , శకుంతల జ్ఞాపకార్థం వారి కుమారుడు మద్దినేని జయ రామకృష్ణ అనంతవరంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, బలపాల పెట్టెలు, క్రేయన్స్ ప్యాకెట్లు , పెన్సిళ్ళు తదితర సామాగ్రి పంపిణీ చేశారు. 24 మంది విద్యార్థులకు 10 వేల రూపాయల విలువైన సామాగ్రి పంపిణీ చేశారు. యంఈఓ చిలుకూరి గోపి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు తదితర సామాగ్రి అందించటం పట్ల అభి నందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు పోపూరి నరసింహరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు వారికి ఉపయోగపడే మెటీరియల్ అందించటం హర్షణీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు నారాయణమ్మ, ఉపాధ్యాయుడు వీరాంజనేయులు, సుబ్బారావు, శ్రీనివాసరావు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘ ఎన్నికల కన్వీనర్‌గా కొల్లి గిరి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం ఎన్నికల వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి లక్ష్మి గిరిధరరావు(గిరి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ ఆదేశాలతో జిల్లా స్వర్ణకార సంఘ ఎన్నికలు నిర్వహించుటకు ఎనిమిది మంది సభ్యులతో కమిటీతో కొల్లి లక్ష్మి గిరిధర రావు(గిరి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి లక్ష్మీ గిరిధర్ రావు(గిరి)ను గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం ఎన్నికల కన్వీనర్‌గా నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కుర్లపల్లి రంగాచారి తెలిపారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు పంచి పెట్టారు. పెద్దఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ సందడి చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరి దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు హెరిటేజ్ సంస్థను విజయపథంలో నడిపి వ్యాపార రంగంలో మహిళలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, నియోజకవర్గ, పట్టణ, మండల మహిళ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులు మెరుగైన సేవలందించాలి

- విశ్రాంతి విఆర్‌వో రంగనాయకులు

విశాలాంధ్ర-పర్చూరు: రెవెన్యూ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత విఆర్‌ఓ రంగనాయకులును సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జననం నుండి మరణ ధృవీకరణ పత్రాలు అందించటమే కాక నిరంతరం సేవలో పనిచేసే శాఖ రెవెన్యూ శాఖ అన్నారు. దేశంలో ఉన్న శాఖలలో తల్లి శాఖ రెవెన్యూ శాఖనే అని కొనియాడారు. రెవెన్యూ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్లు సుబ్బయ్య, మెహర్‌బాబు, డీటీ నాగలక్ష్మీ, ఎలక్షన్ డీటీ సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, సర్వేయర్ సురేష్, ఆర్‌ఐ ప్రేమ్‌కుమార్, విఆర్ ఓలు సుబ్బారావు, గోవిందరెడ్డి, బుల్లిబాబు, విఆర్‌ఏలు, సిబ్బంది ఉన్నారు.

పోపూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని ఇనగల్లు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పోపూరి శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వర్లు మృతిచెందగా గురువారం దశదిన కర్మకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరైనారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తుల కొరకు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారులు నిర్మించిన బస్ షెల్టర్‌ను ఏలూరి ప్రారంభించారు. పర్చూరు అంబేద్కర్ నగర్ వాసి తలకోల పోతురాజు కుమారుడు వివాహానికి హాజరై వధువరులను ఏలూరి ఆశీర్వాదించారు. వారితో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి ఏకరూప దుస్తులు అందచేత

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి, కార్మికులకు ఏకరూప దుస్తులను, పండ్లును కొమర్నేని జస్విక ఆర్థిక సహకారంతో గురువారం అందచేశారు. వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లును అందించారు. వైద్యశాలలో మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని రోటరీ ఉపాధ్యక్షులు గద్దిపాటి శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుకన్య, సౌమ్యశ్రీ, సింధూర, హెడ్ నర్సు రత్నకుమారి, రోటరీ ప్రతినిధులు కోట శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, పోలిశెట్టి చంద్రశేఖరరావులు ఉన్నారు.

చంద్రబాబుతోనే వికసిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం

- ప్రముఖ వ్యాపారవేత్త వీరవల్లి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ ఆలోచన కేంద్రంలో మోదీ నాయకత్వంలో త్వరలోనే వికసిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరుగుతుందని ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ నాయకులు వీరవల్లి శివరామకృష్ణ పేర్కొన్నారు. రేపల్లె మండలం నల్లూరిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో అనగాని సత్యప్రసాద్‌కు రెవెన్యూ మంత్రిగా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది ఒక టీడీపీ ప్రభుత్వం లోనే జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం సాకారమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడమే కాకుండా రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌పీ పాలనలో ఐదేళ్ల అభివృద్ధి కనిపించకుండా పోయిందన్నారు. త్వరలోనే అద్భుతంగా అమరావతి నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్ర మాలు చంద్రబాబు నాయ కత్వంలో నాయకులు చేపట్టారన్నారు. 2010 లోనే చంద్రబాబు విజన్ 2020ని ప్రకటిస్తే చాలా మంది అవహేళన చేశారని కానీ విజన్ 2020 నుండి ఐటీ పరిశ్రమ, హైటెక్ సిటీ వచ్చాయన్నారు. నేడు హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లగలుగుతున్నారని తెలిపారు. రాష్ట్ర విభజన అయ్యాక ఏపీ ప్రజలను కట్టు బట్టలతో బయటకు పంపించారన్నారు. అలాంటి సమయంలో అమరావతిని రాజధానిగా చంద్రబాబు ప్రకటించి నిర్మాణ పనులు చేపట్టారన్నారు. అమరావతి నిర్మాణానికి అక్కడి రైతులు 33వేల ఎకరాలను చంద్రబాబును నమ్మి అప్పజెప్పారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంపై అక్కడి రైతులకు అంత నమ్మకం ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులను వైసీపీ ప్రభుత్వం హింసించని రోజు లేదని మహిళా రైతులను సైతం వైసీపీ ప్రభుత్వం వేధించిందన్నారు. అయినప్పటికీ 1,500 రోజుల పైబడి పోరాటం చేసి, మహిళా రైతులు ఓటుతో వైసిపి పార్టీకి బుద్ధి చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇక మంచి రోజులు వచ్చాయన్నారు. చంద్రన్న నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో పరుగులు పరుగులు పెడుతుందన్నారు.

క్యాన్సర్ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర - చీరాల : క్యాన్సర్ ను సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ అన్నారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్లు,మెడికల్ సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్లు,మెడికల్ సిబ్బందిని మూడు బ్యాచిలుగా విభజించి చీరాల,బాపట్లలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణను అందజేస్తున్నామన్నారు. ఈ శిక్షణలో క్యాన్సర్ రకాలు,వాటిని ప్రాథమిక దశలో నివారించే చర్యలపై కాన్సర్ కి సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులతో శిక్షణ జరపబడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 240 మందికి శిక్షణ అందజేశామని,మరో 300 మందికి ఈ శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు.శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ప్రతి ఊరిలో క్యాన్సర్ రోగిని గుర్తించటం జరుగుతుందని,వెంటనే ఆయా స్టేజీలు నిర్ధారించుకుని దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ పై అవగాహన లేకపోవడంతోనే క్యాన్సర్ మరణాలు పెరిగిపోతున్నాయని,వీటన్నిటిని నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రత్యేక విధానం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్ సి డి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సౌజన్య,డిసిహెచ్ఎస్ శేషు కుమార్,డాక్టర్ విజయ్ భాస్కర్,ఇతర డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహనతోనే నిర్మూలన

వైద్యాధికారి డాక్టర్ నాగార్జున

విశాలాంధ్ర - నిజాంపట్నం : సరైన అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున అన్నారు.గురువారం మండలంలోని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంగా వచ్చే ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహామైన సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి పట్ల అవగాహన, జాగ్రత్త లేకుంటే ప్రాణాపాయమేనని చెప్పారు.ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ఒక వ్యక్తి నుండి ఒక వ్యక్తికి గాలి, నీరు, చర్మములైన వాటి ద్వారా రాదని, ఆహార అలవాట్లు వల్ల సంభవించదని జన్యువరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని చెప్పారు.రక్త కణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులో మారడం, తీవ్ర కీళ్ల, ఒళ్ళు నొప్పులు, శ్వాసలో ఇబ్బంది, అలసట, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ నష్టం ఈ వ్యాధి లక్షణాలని అన్నారు.జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి చిన్నపిల్లలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని తెలిపారు.సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, సత్వర చికిత్స ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మురళి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటిని కలిసిన బీటెక్ రవి

విశాలాంధ్ర - అద్దంకి : పులివెందుల నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) గురువారం సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలపై చర్చించారు.

నాగవరపు అమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - వేటపాలెం : రావూరిపేట గ్రామంలో వెంచేసి ఉన్న కనక నాగవరపమ్మ అమ్మవారిని చీరాల శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య గురువారం సందర్శించి ఆలయ ప్రాంగణంలో ఉన్న వేప చెట్టు చుట్టూ నూతనంగా నిర్మించిన గ్రానైట్ అరుగు రైలింగ్ ను గురువారం ప్రారంభించారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. నాగవరపమ్మను దర్శించుకొని ఆలయ ప్రాంగణం లోని వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు ,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనగానిని కలిసిన రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రిగా అనగాని సత్య ప్రసాద్ గురువారం రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనను నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి అనగానికి కీలకమైన రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించడం ఎంతో సంతో షంగా ఉందని బొమ్మిడి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రామ కృష్ణాపు రం పంచాయతీ కార్యాల యాన్ని డీఎల్ పి ఓ దారా హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై, ప్రజల సమస్యలపై కార్యదర్శి ఎం కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. డీఎల్ పి ఓ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది అందరూ విధుల పట్ల బాధ్యతగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యాలయ సిబ్బందితో పంచాయతీ విషయాలపై చర్చించారు. అనంతరం పంచాయ తీలోని పలు రికార్డు లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాత్రికుల భద్రతకు అధిక ప్రాధాన్యం

- ఎస్పీ వకుల్‌జిందాల్
- రెండు రోజుల వ్యవధిలో 11 మంది ప్రాణాలు రక్షించిన పోలీసులు, గజ ఈతగాళ్లు
- సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేత
- మున్ముందు మరింతగా పోలీస్ శాఖ కీర్తిని పెంచాలి
- యాత్రికుల పోలీసు సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ప్రధాన పర్యాటక కేంద్రాలైన సూర్యలంక వాడరేవు బీచ్‌కు వస్తున్న యాత్రికుల భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులలో సూర్యలంక సముద్రతీరంలో చోటుచేసుకున్న వివిధ ఘటనలలో 11 మంది యాత్రికుల ప్రాణాలను పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్లు ప్రాణాలకు తెగించి రక్షించినట్లు తెలిపారు. అలల తాకిడికి సముద్రంలో మునిగిపోతున్న వారిని హెడ్ కానిస్టేబుల్ మస్తాన్ రావు, కానిస్టేబుల్ ఎన్.నాగరాజు, హోంగార్డులు ఎన్.శ్రీనివాసరావు, పి.రమేష్, కె. ఆశీర్వాదం, కె.వెంకట నారాయణ, గజఈతగాళ్లు కె.సుబ్బారావు, ఎస్.శివ గోపాల్, కె.రామ కృష్ణ, కె. బాల కోటేశ్వరరావు, ఎస్.సురేష్, ఏస్.ఆంజనేయులు లను, మెరైన్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ఎంతో చాకచక్యంగా ప్రాణాలను రక్షించారని చెప్పారు. సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని, దానికి అనుగుణంగా ప్రతినిత్యం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. సముద్రంలో లోతులోకి వెళుతున్న యాత్రికులను నిరంతరం హెచ్చరిస్తూ ఉండాలన్నారు. విధినిర్వహణలో సకాలంలో స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండ సముద్రంలోకి వెళ్ళి ఆపదలో ఉన్న 11 మంది యాత్రికుల ప్రాణాలను రక్షించి, విధుల పట్ల నిబద్ధత, ధైర్యసాహసాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలోని ఇతర పోలీస్ సిబ్బంది వీరిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని విధినిర్వహణలో నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు.

- ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బాపట్ల జిల్లా సూర్యలంక, ఓడరేవు సముద్రతీరాలకు విచ్చేసే యాత్రికుల రక్షణకోసం పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. తీరం వెంబడి గస్తీ పెంచామని, యాత్రికుల ప్రాణ రక్షణకై సముద్ర తీరం వెంబడి గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామన్నారు. సముద్ర తీరాలకు విహారానికి వచ్చిన యాత్రికులు పోలీస్ వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలీస్ వారి హెచ్చరికలను పెడచెవిన పెట్టి ప్రవర్తిస్తే ప్రాణం మీదికి తెచ్చుకున్నట్లేనన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునగరాదన్నారు. పోలీస్ వారు సూచించే సూచనలు హెచ్చరికలు యాత్రికుల యొక్క శ్రేయస్సును ఉద్దేశించి చెసేవేనని, వాటిని పాటిస్తూ మీ విలువైన ప్రాణాలను కాపాడుకుని విహారయాత్రను ఆహ్లాదకరంగా ముగించుకోవాలని సూచించారు. 11 మందికి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పాత్రలను స్వయంగా అందజేశారు

ఉపముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన ఎంపీ ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొణిదెల పవన్ కళ్యాణ్‌ను బాపట్ల లోక్ సభ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో గురువారం బడికి పోతాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముగ్గురు క్రొత్త పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపడంపై ఎంఈవో నిరంజన్ తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అలాగే ముత్తాయి పాలెం రిటైర్డ్ హెచ్ ఎం కె కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేయగా ఎంఈవో నిరంజన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రాజేశ్వరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యా వికాసానికి కృషి చేసిన మహనీయులను మనం స్మరణకు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కే సౌజన్య,బి అంక్కయ్య,సీఆర్పి రవి కిరణ్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, ద్విచక్రా వాహనాలు నడిపే యువతకు అవగాహన కల్పించడంతోపాటు లైసెన్స్ లేని వారిపై, సరైన పత్రాలు లేని వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంవిఐ రంగారావు తెలిపారు. పట్టణంలో గురువారం వాహనదారులకు అవగాహన కల్పిస్తూ సరైన పత్రాలు లేని వారికి అపరాద రుసుం విధించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఆయన సూచించారు.

రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని

మంత్రిని కలిసి అభినందనలు తెలిపిన సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా సత్య ప్రసాద్ అనగాని గురువారం తన ఛాంబర్‌లో గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించి ఆశీర్వచనం మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా రేపల్లె ప్రాంత టిడిపి నాయకులు పి.మురళీధర్ రావు, తాతా ఏడుకొండ లు, జి శ్రీనివాసరావు, ధర్మతేజ ,రేపల్లె రామాంజనేయులు, రేపల్లె సురేష్, కొమ్మూరి వెంకటేష్ ,డి వెంకటేశ్వరరావు ,పి కుమారస్వామి, వెని గళ్ళ శివ సుబ్రహ్మణ్యం, డి రవిశంకర్, సూరి రాజు, తదితరులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా రేపల్లె తాలూకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమైక్య ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, టిడిపి పట్టణ బీసీ సెల్ కార్యదర్శి దాసరి అమర్నాథ్ ,బాపట్ల జిల్లా టిడిపి రజక సాధికారిక కమిటీ అధ్యక్షులు న్యాయవాది ఎం నాగేంద్రబాబు, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ కొండవీటి వెంకట నాగ వరప్రసాద్, ఉమామహేశ్వరరావు ,నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ బాపట్ల జిల్లా కార్యదర్శి టి సాయిబాబు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య అధ్యక్షులు న్యాయవాది దారం సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు ,మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దర్శి భాస్కరరావు, నగరం మండలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య అధ్యక్షులు కంచర్ల వెంకటరావు ,రేపల్లె మండలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య కన్వీనర్ కలిచేటి శ్రీనివాసరావు ,భట్టిప్రోలు మండల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య కన్వీనర్ బేతాళ వీరయ్య, తదితరులు మంత్రి సత్య ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - కర్లపాలెం : వాహనదారులు వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని రూరల్ సీఐ హజార్ బాబు తెలిపారు. కర్లపాలెంలో గురువారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ధృవీకరణ పత్రాలు సక్రమంగా లేని వారికి అపరాద రుసం విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిదానమే ప్రధానం అని వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల : పరిపాలన వ్యవస్థలో రెవెన్యూ శాఖ చాలా కీలకమైనదని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అన్నారు. రెవెన్యూ దినోత్సవం గురువారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్ కలిసి కేక్ కోశారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకున్నారు. క్రమశిక్షణ మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి చెప్పారు. ప్రజాస్వామ్యంలో చట్టాలను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందని బాపట్ల ఆర్ డి ఓ జి.రవీందర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో భూమి పరిపాలన వ్యవస్థ ఎంతో కీలకపాత్ర పోషిస్తుంద న్నారు. ప్రజల సామాజిక అవసరాలను గుర్తించి వారికి అన్ని వసరులు అందేలా చూడాల్సిన బాధ్యత రెవిన్యూపై ఉందన్నారు. క్రమశిక్షణతో కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, పర్యవేక్షకులు మల్లీశ్వరి, పౌర సరఫరాలశాఖ అధికారి విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, విశ్రాంత డీఆర్వోలు రాధాకృష్ణమూర్తి, నూర్ బాషాఖాసీం, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం

మంత్రి అనగానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ రాష్ట్ర సచివాలయం, నాలుగవ బ్లాక్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభిందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ హయాంలో రాష్ట్ర ప్రజలకి మంచి పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజాపా బాపట్ల జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ పేర్లి సునీల్ కుమార్ పాల్గొన్నారు.



విద్యాహక్కు చట్టం 2009 అమలు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బహుజన్ సమాజ్ పార్టీ నియోజ వర్గం ఇన్‌ఛార్జి గుదే రాజారావు ఆధ్వర్యంలో విద్యాహక్కు చట్టం 2009 అమలుపై బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వ రరావు నాయకులతో కలసి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూల్లో ఆగడాలు రోజు రోజుకు మితి మీరి పోతున్నా యన్నారు. తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజు వసూలు చేస్తూ, పుస్తకాలు బ్యాగులు అని రకరకాల సాకులతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవే ట్ స్కూల్ పై ఉక్కు పాదం మోపాలని డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు తెలి పారు. వెనకబడిన వర్గాలకు 25 శాతం ఫ్రీ సీట్లు ఇచ్చే విధంగా చూ డాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తురుమెళ్ళ అమ్మేశ్వ రరావు, చంటిబాబు పాల్గొన్నారు.